సీఎం జగనన్నతోనే బంగారు భవిష్యత్



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య.చిత్రంలో పార్టీ నేత ఉమా



రోడ్‌షోకు హాజరైన ప్రజలు

- పేదల తలరాతలు మారాలంటే ఫ్యాన్‌కు ఓటేయండి
- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కంబదూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల వారికీ బంగారు భవిష్యత్ ఉంటుందని, పేదల తలరాతలు మారిపోతాయని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని ములకనూరు, చెర్లోపల్లి,గొల్లపల్లి, ఐపార్సుపల్లి, గూళ్యం, కొత్త ఐపార్సుపల్లి, కంబదూరు మసీదు, కొత్తమిద్దెల, పాళ్లూరు, వెంకటంపల్లి, దేవేంద్రపురం తండా, ఎర్రమల్లేపల్లి, వైసీపల్లి, రాంపురం, నూతిమడుగు, సీపీ తండా, తిప్పేపల్లి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు.అనంతరం రంగయ్య మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు వర్తింపజేశారన్నారు. భవిష్యత్‌లోనూ అన్ని సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. పార్టీ నేత ఉమా మహేశ్వరనాయుడు మాట్లాడుతూ మన కుటుంబాలు, మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐదేళ్లలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రూ.4,127 కోట్లు అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా తలారి రంగయ్యను గెలిపిస్తే, మీ సేవకులుగా, మీ ఆశయాలకనుగుణంగా పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద,సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, హనుమంతరాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, నాయకులు తిమ్మరాయుడు, దొణస్వామి, బిక్కి హరి, నారాయణపురం వెంకటేశులు, బొట్టవానిపల్లి అంజి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, అండేపల్లి రామాంజనేయులు, వైస్ ఎంపీపీలు బీమేష్, తిమ్మరెడ్డి, సర్పంచులు గంగాధర్, రామాంజనేయులు, శివ, లక్ష్మీదేవి, చంద్రశేఖర్,అమర్, చెన్నయ్య, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో రంగయ్య రోడ్‌షో

కంబదూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య శనివారం రోడ్‌షోలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు మర్రిమాకులపల్లిలో ప్రారంభమై గుద్దెళ్ల, కదిరిదేవరపల్లి, ఎర్రబండ, తిమ్మాపురం, ఓబగానిపల్లి, జక్కిరెడ్డిపల్లి, కొత్తపల్లి, కంబదూరు, అండేపల్లి గ్రామాల మీదుగా కొనసాగుతుందన్నారు.

ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి జగన్ కృషి



బళ్లారి రోడ్డు దిగువనున్న మసీదు సమీపంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: ముస్లిం, మైనార్టీల సంక్షేమం,అభివృద్ధికి సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేశారని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని బళ్లారి రోడ్డు దిగువనున్న మసీదు వద్ద సతీమణి మెట్టు యశోదమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్ వలీబాషా, కోఆప్షన్ సభ్యుడు కడ్డీపుడి నజీర్, నాయకుడు పొరాళ్ల శివా, వార్డు ఇన్‌చార్జులు గోల్డ్ ఇస్మాయిల్, నిజామ్, మెకానిక్ బాష, అబ్బాస్, జయంతి విష్ణుతేజ, కబాబ్ బాష తదితరులతో కలిసి ప్రచారం చేశారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ హయాంలో ముస్లిం, మైనార్టీలకు ఎంతో మేలు జరిగిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పాలనలో ముస్లిం, మైనార్టీలను మోసం చేశాడన్నారు. చంద్రబాబు మహా తెలివైన మోసగాడన్నారు. మైనార్టీల డిక్లరేషన్ అంటూ మరో కట్టుకథ అల్లుతున్నాడని, కూటమిలో ఉన్న చంద్రబాబుకు మైనార్టీలు ఓటు ఎందుకు వేయాలి అని అన్నారు. మౌజమ్‌లకు చంద్రబాబు హయాంలో రూ.3 వేలు ఇస్తే, జగనన్న ప్రభుత్వంలో రూ.5 వేలు ఇచ్చారన్నారు. ఇమామ్‌లకు చంద్రబాబు రూ.5 వేలు ఇస్తే, సీఎం జగన్ దాన్ని రెట్టింపు చేసి రూ. 10 వేలుకు పెంచారన్నారు. వైఎస్సార్ హయాంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టి ఉన్నత చదువులకు తోడ్పాటు అందించారన్నారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులకు మైనార్టీలు ఎన్నికలప్పుడు మాత్రమే గుర్తుకొస్తారని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు మంత్రిగా ఉన్నా నీవు మైనార్టీలకు ఏం మేలు చేశావో చెప్పాలని నిలదీశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీడీపీకి చరమగీతం పాడుదాం



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల

కంబదూరు: దళితుల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, నాయకురాలు చందన శివాజీతో కలిసి కంబదూరు ఎస్సీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దళితులకు చేసిన మేలును వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత అశ్వర్థనారాయణ, బొట్టవానిపల్లి అంజి, ఎంపీటీసీ మల్లేష్, నాయకులు రామస్వామి, గోపీ, మల్లి, మనేష, రాజు, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వరస్వామి

బొమ్మనహాళ్: మండలం కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో గోపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, అంకురార్పణ, ధ్వజారోహణ, మంగళహారతి , ప్రసాద వినియోగం చేశారు. అనంతరం హనుమాద్ వాహనాలపై స్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

గరుడాపురం వద్ద పగిలిన శ్రీరామరెడ్డి పథకం పైపులైన్



శ్రీరామరెడ్డి తాగునీటి పైపులైన్ పగిలిన ప్రాంతం ఇదే

కళ్యాణదుర్గం: మండలంలోని గరుడాపురం గ్రామం వద్ద కుందుర్పికి వెళ్లే శ్రీరామరెడ్డి తాగునీటి ప్రధాన పైపులైన్ (350/9 జీఆర్‌పీ) పగిలిపోయింది. దీంతో కుందుర్పికి తాగునీటి సరఫరా ఆగిపోయింది. దీనికి తోడు పంప్ హౌస్‌లో మోటార్ కాలిపోవడంతో అప్రమత్తమైన అధికారులు, సదరు కాంట్రాక్టర్ సుధాకర్ రెడ్డి మోటార్ల మరమ్మతు చేయించారు.

మొదటి రోజు సజావుగా పోస్టల్ బ్యాలెట్

కళ్యాణదుర్గం: పోస్టల్ బ్యాలెట్ మొదటి రోజు శుక్రవారం పలువురు ఉద్యోగులు వినియోగించుకున్నారు. ఉదయం నుంచి ఎన్నికల విధుల్లో ఉన్న పీఓ, ఏపీఓ, పీఓపీలు బ్యాలెట్ ఓట్లను వినియోగించుకున్నారు. ప్రభుత్వం ఎన్నికల విధుల్లో ఉన్న వారికి 3 నుంచి 6వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించింది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ రాణి సుస్మిత చర్యలు చేపట్టారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి



వంక తండాలో ప్రచారంలో చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బ్రహ్మసముద్రం : ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ ఆర్ సీపీ కే పట్టం కట్టాలని వైఎస్ ఆర్ సీపీ నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని బొమ్మగానిపల్లి , వంక తాండా గ్రామాల్లో ఇంటింటికీ వైఎస్ ఆర్ సీపీ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్ నాయక్ , సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12,14, 24 వార్డుల్లో తలారి ఉష ప్రచారం

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీలోని 12,14, 24 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య సతీమణి తలారి ఉషా శుక్రవారం ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు తిరుమల చంద్రమ్మ, లక్ష్మన్న, కోఆప్షన్ మెంబర్ మారుతి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షెక్షా, మాజీ మండల కన్వీనర్ తిరుమల వెంకటేశులు, నాయకురాలు దివ్య, తలారి శ్రీకాంత్, గుప్త, ఉమేష్, పాండు, నాయకులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న తలారి ఉషా



ఎరడికెరలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఎరడికెరలో ప్రచారం

బ్రహ్మసముద్రం : మండలంలోని భైరసముద్రం, ఎరడికెర, పడమటి కోడిపల్లి, భైవానితిప్ప గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు రంగయ్య, శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రేవన్న, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, కన్వీనర్ బసవరాజు, గొల్ల సూరి, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, నజీర్ , ఎర్రిస్వామి, తిప్పేస్వామి గౌడ్ , సర్పంచ్ అంజనమ్మ, ఎల్లప్ప పాల్గొన్నారు.

దుర్గంలో 'ఆమె'దే ఆధిపత్యం

- సార్వత్రిక ఎన్నికల్లో కీలకంగా మారనున్న మహిళా ఓటర్లు

కళ్యాణదుర్గం: రానున్న ఎన్నికల్లో మహిళలు కీలక పాత్ర పోషించనున్నారు. నియోజకవర్గంలోని ఓటరు జాబితా పరిశీలిస్తే, మహిళా ఓటర్ల సంఖ్య అన్ని సామాజిక వర్గాల్లోనూ అధికంగా కనిపిస్తోంది. నియోజకవర్గ వ్యాప్తంగా పరిశీలిస్తే 2,066 మంది మహిళా ఓటర్లు పురుషులకంటే అధికంగా ఉన్నారు. నియోజకవర్గంలో కళ్యాణదుర్గం అర్బన్, కంబదూరు మండలాల్లో అధికంగా మహిళా ఓట్లు ఉన్నాయి. ఓటర్ల జాబితా ప్రకారం ప్రతి 1,000 మంది పురుష ఓటర్లకు 1,016 మంది స్త్రీలు ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియ జాబితాలో మార్పులు, చేర్పులు, ఇతర సవరణల అనంతరం నియోజకవర్గంలో 23,0785 మంది ఓటర్లు ఉన్నట్లు తేలింది. నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో 11,4356 మంది పురుష ఓటర్లు, 11,6422 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జండర్స్ ఏడు ఓట్లు ఉన్నాయి.

నియోజకవర్గంలో మండలాల వారీగా ఓట్ల సంఖ్యను పరిశీలిస్తే...:

మండలం	పురుషులు	స్త్రీలు
బ్రహ్మసముద్రం	17,439	17,323
కళ్యాణదుర్గం అర్బన్	17,476	18,844
కళ్యాణదుర్గం రూరల్	19,268	19,280
శెట్టూరు	17,135	17,195
కుందుర్పి	21,943	22,001
కంబదూరు	21,095	21,779
మొత్తం	11,4356	11,6422

సంక్షిప్త సమాచారం

బాధితులకు అండగా ఉంటాం



గాయపడిన వారిని పరామర్శిస్తున్న ఉమా

కళ్యాణదుర్గం రూరల్: కంబదూరు మండలంలోని జల్లిపల్లిలో జరిగిన ఘర్షణలో గాయపడిన నవీన్, నరేష్, పద్మావతిని వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు శుక్రవారం పరామర్శించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణపై రేపు సమావేశం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన ప్రసన్న వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై ఈ నెల 5న ఉదయం 11 గంటలకు ఆలయ ఆవరణలో సమావేశం ఉంటుందని ఈఓ నరసింహారెడ్డి తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 20 నుంచి 30 వరకు ఉంటాయన్నారు.

నేడు వర్షం కోసం ప్రత్యేక నమాజ్

రాయదుర్గంటౌన్:ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైపుల్లా, మత గురువులు వర్షం కోసం ప్రత్యేక నమాజ్ చేయనున్నారు. శనివారం ఉదయం 7 గంటలకు పట్టణంలోని బళ్లారి రోడ్డు ఈద్గా మైదానంలో ప్రత్యేక నమాజ్ చేసేందుకు ముస్లింలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నమాజ్ చేసి అల్లాతో వర్షం కోసం వేడుకుందామన్నారు. ముస్లిం సోదరులు తమవెంట నమాజ్ చేసేందుకు జానీమాజ్, టవల్ తీసుకురావాలని, పిల్లలను కూడా పిలుచుకురావాలని కోరారు.

6న రాణీఛత్రం టోల్‌గేట్ వేలం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని దేవదాయశాఖ పరిధిలోని పాతబస్టాండ్‌లో టోల్‌గేట్ సుంకం వసూలుకు ఈ నెల 6న ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయంలో బహిరంగ వేలం ఉంటుంది. ఈమేరకు ఈఓ నరసింహారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏడాది పాటు వాహనాలు, తోపుడు బండ్లు, ఇతర తాత్కాలిక దుకాణాల నుంచి టోల్‌గేట్ వసూలుకు వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు జరగనున్న వేలం పాటకు ఆసక్తి గలవారు రూ.లక్ష ధరావత్తు చెల్లించాలన్నారు.

గర్భిణికి ఆర్థికసాయం

శెట్టూరు: మండలంలోని కై రేవులో నవ్య అనే గర్భిణికి ఇన్ఫినిటీ చారిటబుల్ సంస్థ చైర్మన్ బద్దే నాయక్ రూ.20వేల ఆర్థిక సాయం శుక్రవారం అందించారు.

తాగునీటి పైప్‌లైన్ ధ్వంసం

గుమ్మఘట్ట: మండలంలోని తాళ్లకెర వద్ద తాగునీటి పైపులైన్‌ను ఆకతాయిలు ధ్వంసం చేశారు. గ్రామ సమీపంలో సర్పంచు జయమ్మ బోరు బావి తవ్వించి, పైపులైన్ ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. అయితే కొందరు పైప్‌లైన్ ధ్వంసం చేశారు.

మెట్టు గోవిందరెడ్డిని గెలిపించండి



ఎన్నికల ప్రచారంలో ఓట్లను అభ్యర్థిస్తున్న మెట్టు యశోదమ్మ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 8వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్ ముదిగల్లు చన్నవీరస్వామి, మహిళా విభాగం పట్టణ కన్వీనర్ వైజాగ్ రిబ్కా, పార్టీ శ్రేణులతో కలిసి మెట్టు గోవిందరెడ్డి సతీమణి యశోదమ్మ ఇంటింటా ప్రచారం చేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

ఆల్ ఫ్రీ బాబును నమ్మొద్దు



గంగలాపురంలో ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

కణేకల్లు: ఆల్‌ఫ్రీ బాబును నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గంగలాపురం, కె.మారెంపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు మారెంపల్లి మారెన్న, నాగరాజు, మృత్యుంజయ, ఫక్రుద్దీన్, దేవేంద్రలతో కలిసి మెట్టు విశ్వ ఇంటింటా వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, పాటిల్ నాగిరెడ్డి, ఆలూరు చిక్కణ్ణ, టీ.కేశవరెడ్డి, పాటిల్ చెన్నకేశవరెడ్డి, హనుమంతరావు, జయరామిరెడ్డి, రామన్న, ఆర్కే బద్రీ, రౌఫ్, యంద్రకాయల వన్నూరప్ప, హళ్లినాగరాజు, వేమన, పాటిల్ బ్రహ్మనందరెడ్డి, ప్రకాష్‌చౌదరి, ఫణీంద్రగౌడ్, భాస్కర్‌రెడ్డి, రమణరెడ్డి, అజ్మతుల్లా, చిన్న సర్మాస్, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండల ప్రెసిడెంట్‌గా లక్ష్మీనారాయణ



బీసీ సెల్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా హరేసముద్రం లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన మెట్టు గోవిందరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాని ఉపేంద్ర రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, లోకేష్, యోగేశ్వరరెడ్డి, ఆనంద్‌రెడ్డి, కందేపల్లి రమేష్ పాల్గొన్నారు.

కాలవ కపట నాటకాలు నమ్మొద్దు

- ఒక్క అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా
- ఎన్నికల ప్రచారంలో మెట్టు గోవిందరెడ్డి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి



ప్రచారానికి తరలివచ్చిన కార్యకర్తలు,నాయకులు

రాయదుర్గం (డీ హీరేహాళ్): కాలవ కపట నాటకాలు ఎవరూ నమ్మొద్దండని, ఒక్క అవకాశం ఇస్తే రాయదుర్గాన్ని అభివృద్ధి చేసిచూపిస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం డీ హీరేహాళ్ మండలంలోని కుడ్లూరు, గొడిశెలపల్లి, సోములాపురం, చెర్లోపల్లి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలొచ్చాయంటే ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ఎన్ని అపద్ధాలైనా చెప్తాడని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు హామీలు ఇవ్వడం, తిరిగి విస్మరించడం పరిపాటేనని అన్నారు.

డీ హీరేహాళ్‌ను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతాం..

ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. బళ్లారి– బెంగళూరు జాతీయ రహదారికి అనుసంధానంగా ఉంటే డీ హీరేహాళ్‌ను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిందన్నారు. అలాంటి పరిశ్రమలు నెలకొల్పి ఈ ప్రాంత జీవన విధానంలో మార్పులు తీసుకొస్తామన్నారు. ఇద్దరు తోడు దొంగలు ఏకమై తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అలాంటి మాయగాళ్లకు ప్రజలే సరైన గుణపాఠం చుప్పాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాస్‌రెడ్డి, పరమేష్, హనుమంతరెడ్డి, నాగరాజు, శివరామిరెడ్డి, ఎంపీటీసీలు అనిత, కల్యాం సురేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చంద్ర, మైనార్టీ నాయకులు రహంతుల్లా, నాయకులు తొండె వెంకటేశులు బండి రామకృష్ణారెడ్డి, మురడి మురళీమోహన్‌రెడ్డి, శివారెడ్డి, హనుమంతరెడ్డి, జయరామిరెడ్డి, మంజు, సురేష్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ,కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



కనుకూరులో జెడ్పీటీసీ మంజునాథ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న దృశ్యం



కనుకూరు బీసీ కాలనీలో జెడ్పీటీసీ మంజునాథ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న దృశ్యం

కంబదూరు: మండలంలోని పాళ్లూరు,గూళ్యం, కుర్లపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ,కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు ఆ పార్టీలను వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి,ఎంపీ తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా సమక్షంలో గూళ్యం పోతన్న, తిప్పేస్వామి, బొజ్జన్న, కరణం శివానంద,బోయ పెద్దన్న, గంగాధర్, రాజేశ్వరి, తలారి అలుకూరప్ప, అనిల్, హనుమంతరాయుడు,రాఘవేంద్ర, నరసింహులు, గంగాధర్, చిన్న గంగప్ప,ఆనంద్, గణేష్, గొల్ల హనుమంతప్ప, బొమ్మయ్య, అర్జునప్ప,ప్రకాష్, గోపాల్, అంజినప్ప, సన్నాయప్ప అనే కాంగ్రెస్,టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు.

వైఎస్సార్‌సీపీలో 8 టీడీపీ కుటుంబాలు చేరిక

శెట్టూరు: మండలంలోని కునుకూరులో అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి చేరిన 5 కుటుంబాలు శుక్రవారం రాత్రి జెడ్పీటీసీ మంజునాథ ఆధ్వర్యంలో తిరిగి వైఎస్సార్‌సీపీ చేరాయి. పార్టీలోకి చేరిన వారిలో గంగన్న, గంగమ్మ, లక్ష్మీదేవి, కొల్లమ్మ, నింగమ్మ, మలయ్య, మీనాక్షి ఉన్నారు. టీడీపీలో ఉన్న సన్నయ్యప్పగారి వన్నూరుస్వామి, గురుశాతమ్మ, సునందమ్మ పార్టీలోకి చేరారు. అదే గ్రామంలోని బీసీ కాలనీలో టీడీపీ నుంచి గొల్ల బోరప్ప పార్టీలోకి చేరగా జెడ్పీటీసీ మంజునాథ ఆహ్వానించారు. గ్రామంలో మొత్తం 8 కుటుంబాలు పార్టీలోకి చేరాయి. సర్పంచ్ వెంకటేశులు, ఎంపీటీసీ ప్రష్ణ, మాజీ సర్పంచ్ హనుమంతగౌడ్, నాయకులు సిద్దలింగప్ప, చౌడప్ప, కిష్టప్ప, రవి, రామాంజనేయులు, గురుస్వామి, బాబు, విజయకుమార్, బాబు రావు, గౌరయ్య పాల్గొన్నారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్

రాయదుర్గం: రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం సజావుగా ముగిసింది. మొత్తం ఓటర్లు 2,470 నమోదుకాగా, ఇందులో పీఓ, ఏపీఓ, ఓపీలకు చెందిన 1,105 ఓట్లకు తొలి రోజు పోలింగ్ అయ్యింది. ఇందులో 68 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు తెలిసింది. పోలింగ్ సమయం ఆరు గంటలకే ముగిసినా రాత్రి తొమ్మిది గంటలైనా ఎన్నికల విభాగం అధికారులు మీడియాకు సరైన సమాచారం ఇవ్వలేదు. దీనిపై మూకుమ్మడిగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేలా తీర్మానించారు. పోలింగ్ సరళిపైనా ఇలాగే ప్రవర్తిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, కలెక్టర్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని మీడియా ప్రతినిధులు కోరారు.

అయ్యో.. అవ్వ!

- అమిలినేని నామినేషన్‌కెళ్లి రోడ్డుప్రమాదానికి గురైన వృద్ధురాలు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత



అంజినమ్మ (ఫైల్)

కళ్యాణదుర్గం రూరల్: అయ్యో పాపం.. అమిలినేని నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలు లేరని బలవంతంగా వృద్ధురాలిని తీసుకెళ్లి ప్రాణాలు బలిగొనడం విమర్శలకు తావిస్తోంది. వివరాలు.. గత నెల 26న అమిలినేని నామినేషన్ వేశారు. కార్యక్రమానికి డబ్బులు ఇచ్చి అద్దె కార్యకర్తలను తెచ్చుకున్నారు. అయితే గరుడాపురం ఎస్సీ కాలనీకి చెందిన అంజినమ్మ (60)ను బలవంతంగా నామినేషన్ కార్యక్రమానికి ట్రాక్టర్‌లో కళ్యాణదుర్గానికి తీసుకెళ్లారు. మార్గమధ్యంలో నీళ్లకోసం అందరూ దిగారు. అదే సమయంలో అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం అంజినమ్మను ఢీకొట్టి, ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అంజినమ్మను స్థానిక ప్రభుత్వాస్పత్రికి, అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపురం సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. మృతురాలికి భర్త అంజినప్ప, ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అయ్యో పాపం..నామినేషన్‌కు తీసుకెళ్లిన వృద్ధురాలు ప్రమాదంలో గాయపడినా కనీసం ఆస్పత్రిలో వైద్యం కూడా చేయించలేదని, ఓ పేద వృద్ధురాలి ప్రాణాన్ని బలిగొన్నారని టీడీపీ అభ్యర్థి అమిలినేనిపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.